Happy Dussehra

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

World Digital News Portal For NRI Telugus

Happy Deepawali

అక్టోబరు, 2022 సంపుటి 12 , సంచిక 5

www.namastenri.net



## ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా బతుకమ్మ పండుగ

8వ పేజీలో...



బాలయ్య ఫ్యాక్షన్ సినిమా మరోసారి హిట్టవుతుందా? 10వ పేజీలో...



మహాకాల్ కారిడార్‌ను ప్రారంభించిన మోదీ 3వ పేజీలో...



ఎన్టీఆర్ హీరోయిన్‌గా రష్మిక 12వ పేజీలో...



టీఆర్ఎస్ ఇక బిఆర్ఎస్ 5వ పేజీలో...

TRIPURA
CONSTRUCTIONS

# EVERYONE DESERVES THE OPPORTUNITY OF HOME




Green ALPHA

**Green Alpha** as the name proclaims, has greenery everywhere around the 6 majestically constructed towers with 10 floors in each. This is the first-ever high rise gated community with green buildings – vertical forest apartments, one of its kind in Hyderabad. This greenery is bizarre. These are vertical gardens with a dense green forest – wrap like elegance, forming an exquisite canopy over the township of **GREEN ALPHA @ Tellapur.** Tall plants, thick shrubs, flowering creepers bring a slice of nature as a canopy over the towers and the flora is seen inside the apartments too.

TRIPURA Landmark-III
A MILESTONE OF A HOME
Bowrampet, Hyderabad


Third in the string of the well built Landmark Series, **Tripura Landmark III,** is yet another fabulous venture of Tripura Constructions. These are magnificently built **3BHK duplex** independent luxurious villas built in a gated villa community **@Bowrampet. Tripura Landmark III** is well connected to Hi-Tech City and ORR.





INLAND

**Tripura's Inlands** is spread across an area of **400 acres of land,** with thick vegetation land of different, varieties of plants and trees. Apart from these amazing features Tripura's Inlands also has a club house. This club house serves various purposes, it has open functional space to celebrate beautiful occasions of life.



Tripura FARMLANDS

**Tripura Resort & Farmlands** is the best choice. This venture is located on a vast expanse of **40+ acres at Erlapally.** Remoteness from the busy areas creates serenity and tranquillity in these lush green resorts. An attractive arch welcomes you at the entrance of these **Farmland**

Scan the **QR CODE** to connect with us on **WhatsApp**

www.tripuraconstructions.com | www.tripurarealestates.com

**+91 73040 25025 | +91 91004 47761**

Add: OPP to Film nagar temple, Above BOI bank, Plot No.2, Laxmi Ganpathi Nilayam, Road Number 76, Film Nagar, Hyderabad, Telangana 500096.

**Sales@tripuraconstructions.com**

# కర్ణాటకలో రాహుల్ పాదయాత్రకు మద్దతు

భారత్ జోడో పాదయాత్రలో భాగంగా కర్ణాటకలో వివిధ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్‌గాంధీ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు కాంగ్రెస్ వ్యతిరేకమని అన్నారు. తాము అధికారంలోకి వస్తే దీనికి అడ్డుకట్ట వేస్తామని ప్రకటించారు. చిత్రదుర్గం జిల్లాలో అవయవ దానం చేసిన వారి పిల్లలు, కుటుంబీకులతో రాహుల్ కలిసి నడిచారు. గొప్ప దాతల సంబంధీకులతో కలిసి నడవడం ఎంతో గర్వకారణంగా ఉందంటూ అనంతరం ఆయన ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు. గిరియమ్మనహళ్లి వద్ద రాహుల్ నిరుద్యోగ యువతతో, రైతులతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు పథకం తీసుకొస్తామన్నారు. విద్య, ఆరోగ్య రంగాల్లో అపారమైన ఉపాధి అవకాశాలున్నాయన్నారు. యువత సొంత వ్యాపారాలు, చిన్న పరిశ్రమలు పెట్టుకునేందుకు ప్రత్యేక ఆర్థిక సాయం అందజేసే వ్యవస్థను తెస్తామని చెప్పారు.





# ఘనంగా పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం


విజయనగరంలో పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. ఆలయ పూజారి బంటుపల్లి వెంకటరావు సిరిమానును అధిరోహించగా, విజయనగరం వీధుల్లో భారీ భక్త జనసందోహం నడుమ ఊరేగింపు జరిపారు. ఆలయం నుంచి మూడు లాంతర్ల సెంటర్ మీదుగా కోట వరకు మూడు పర్యాయాలు సిరిమాను ఊరేగింపు నిర్వహించారు. అంతకుముందు, ఏపీ ప్రభుత్వం తరఫున రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పైడితల్లి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కాగా, సిరిమానోత్సవం సందర్భంగా ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ, అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం తదితరులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త, మాన్సాస్ ట్రస్టు చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.











# మహాకాల్ కారిడార్‌ను ప్రారంభించిన మోదీ

మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో మహాకాల్ కారిడార్ మొదటి దశను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. అనంతరం, ధోతి, గమ్‌చా ధరించి ప్రఖ్యాత మహాకాళేశ్వరాలయం గర్భగుడిలో పూజలు చేశారు.

ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందిన పురాతన మహాకాళేశ్వర్ ఆలయ ఆవరణ అభివృద్ధి ప్రాజెక్టు తొలిదశ కింద రూ.856 కోట్లతో చేపట్టిన నిర్మాణాలు పూర్తయ్యాయి. ఈ ఆలయంలో అభివృద్ధి చేసిన 900 మీటర్ల పొడవైన కారిడార్.. 'మహాకాల్ లోక్'ను.. భక్తులను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లేవిధంగా తీర్చిదిద్దారు.

అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. వలసపాలన సంకెళ్లను తొలగించుకుంటున్నామని, సాంస్కృతిక ప్రాముఖ్యత గల ప్రాంతాల సమగ్ర అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. 'ఉజ్జయినిలోని ప్రతి అణువులోనూ ఆధ్యాత్మికత ఉంటుంది. ఉజ్జయిని ప్రతి మూలలో దైవిక శక్తి ప్రసారం అవుతుంది. భారత దేశ శ్రేయస్సు, జ్ఞానం, గౌరవం, సాహిత్యానికి వేలాది సంవత్సరాలుగా ఉజ్జయిని సారథ్యం వహించింది' అని పేర్కొన్నారు. మహాకాల్ కారిడార్ ప్రాజెక్ట్ ఉజ్జయిని చైతన్యాన్ని పెంచుతుందని అన్నారు. చార్‌ధామ్ యాత్రను ఏడాదంతా జరుపుకునేలా రహదారులను అభివృద్ధి చేశామన్నారు. అంతకుముందు, ఉజ్జయిని చేరుకున్న ప్రధాని మోదీకి కారిడార్ వద్ద సాధువులు, మత పెద్దలు స్వాగతం పలికారు. వారికి నమస్కరించుకుంటూ ఆయన ముందుకు సాగారు. అనంతరం 'శివలింగం' నమూనాను రిమోట్ బటన్ నొక్కి ఆవిష్కరించి, మహాకాల్ లోక్‌ను ఆయన జాతికి అంకితం చేశారు. బ్యాటరీ కారులో వెళ్తూ ఆయన కారిడార్‌ను పరిశీలించారు. మల్లకంభం విన్యాసాలను ఆసక్తిగా తిలకించారు. కారిడార్‌లో ఏర్పాటు చేసిన ఫౌంటెయిన్‌లు ఆ ప్రాంతానికి మరింత శోభనిచ్చాయి. కారిడార్ ప్రారంభంలో కొద్ది దూరంలో నంది ద్వార్, పినాకి ద్వార్ ఏర్పాటు చేశారు. ప్రధాని వెంట గవర్నర్ మంగూ భాయ్ పటేల్, సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర మంత్రి సింధియా ఉన్నారు.

# మునుగోడు ఉపఎన్నిక...టీఆర్ఎస్ పక్కావ్యూహం



మునుగోడు ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్‌రావు, ఆ పార్టీ నాయకులు విజయం సాధించే దిశగా పక్కా వ్యూహాలను సిద్ధం చేస్తున్నారు. ముందుగా పార్టీలో ఉన్న అసంతృప్త నేతలపై టీఆర్ ఎస్ అధినేత దృష్టి పెట్టారు. స్థానిక నాయకులందరినీ ఇప్పటికే బుజ్జగించగా.. టికెట్ ఆశించిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ కర్నాటి ప్రభాకర్‌ను సైతం పార్టీ విజయం కోసం పనిచేసేలా సమాయత్తం చేశారు. పార్టీ జాతీయ స్థాయిలో ఉద్యమించేందుకు రెడీ అయిన నేపథ్యంలో భవిష్యత్లో మంచి అవకాశాలు ఉంటాయని.. కేసీఆర్ వారికి హామీ ఇచ్చినట్టు తెలిసిందే. అదేసమయంలో స్థానికంగా.. వారికి ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు నిధులు కూడా కేటాయిస్తామని.. హామీ ఇచ్చినట్టు సమాచారం. అదేవిధంగా ఇతర సమస్యలపై పరష్కారం కోసం.. కేటీఆర్‌కు బాధ్యత అప్పగించినట్టు తెలిసింది. దీంతో కీలకమైన ఈ ముగ్గురు శాంతించినట్టు తెలుస్తోంది. కూసుకుంట్ల గెలుపు కోసం పనిచేస్తామని.. ముగ్గురు స్వయంగా ప్రకటించడంతోపాటు.. మునుగోడులోనే మకాం వేసేందుకు సిద్ధమయ్యారు. ఇది కేసీఆర్ సాధించిన తొలి విజయంగా చెబుతున్నారు పరిశీలకులు. ఎందుకంటే.. దుబ్బాక హుజూరాబాద్ ఉప ఎన్నికలను పరిశీలిస్తే.. అక్కడ అసంతృప్తుల ప్రభావం ఎక్కువగా కనిపించింది. ఇది పార్టీ గెలుపుపై ప్రభావం చూపింది.

మరోవైపు.. మునుగోడులోని 2 వేల మంది ఓటర్లకు ఒక మంత్రి లేదా ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీకి బాధ్యత అప్పగించారు. మొత్తం 86 మందిని ఇంచార్జిలుగా నియమించిన కేసీఆర్.. ఒక్కో నాయకుడు వారి సొంత నియోజకవర్గం నుంచి కనీసం 20 మందిని మునుగోడుకు పంపించాలని నిర్దేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రెండు వేల మందికి పైగా ఇతర నియోజకవర్గాల నాయకులు మునుగోడులో దిగుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే నాయకుల కోసం గ్రామాల్లో వసతి భోజనం ఏర్పాట్లు సిద్ధం చేశారు.

మరోవైపు టీఆర్ఎస్‌కు మద్దతునిస్తున్న ఉభయ వామపక్షాలు ఎందుకు మద్దతు ఇస్తున్నాయో ప్రజలకు వివరిస్తున్నాయి. రెండు పార్టీల నాయకులు వెల్లడించడం కూడా.. కేసీఆర్ వేసిన వ్యూహంలో భాగమేనని అంటున్నారు. క్షేత్రస్థాయిలో




పార్టీల శ్రేణులు కలిసికట్టుగా పనిచేసేలా కార్యాచరణ రూపొందించారు. మొత్తంగా చూస్తే.. కేసీఆర్ తొలిదశలో సక్సెస్ అయ్యారని అంటున్నారు.

మరోవైపు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, కీలక నేతలతోపాటు కార్యకర్తలు ఊరూరు పర్యటిస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరిస్తున్నారు. వివిధ వర్గాల ప్రజలతో సమావేశమవుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ మోసాలను ఓటర్లకు తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఓటేస్తామని పలుచోట్ల కులసంఘాల నేతలు మద్దతులు తెలుపుతున్నారు. చౌటుప్పల్‌లో కార్మిక సంఘాలతో మంత్రి మల్లారెడ్డి సమావేశమయ్యారు. మునుగోడు మండలం కొరటికల్‌లో దళితుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ పాల్గొన్నారు.

ఇతర పార్టీల నుంచి టీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతున్నది. చౌటుప్పల్ మండలంలోని ఆరెగూడెంలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో పలువురు టీఆర్ఎస్ కండువా కప్పుకొన్నారు. నాంపల్లి మండలం మల్లపురాజుపల్లిలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి సమక్షంలో గౌడ సంఘం నాయకులు, నర్సింహులగూడేనికి చెందిన కాంగ్రెస్ లీడర్లు, సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మగూడెంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సమక్షంలో పలువురు కారెక్కారు. మునుగోడు మండలం జక్కలవారిగూడెంలో వివిధ పార్టీలకు చెందిన 150 మంది యువకులు టీఆర్ఎస్‌లో చేరారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం సర్పంచ్ (రాజగోపాల్‌రెడ్డి అనుచరుడు) ఎలువర్తి యాదగిరి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిసరి బలవంత్‌రెడ్డి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు.

# సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ చంద్రచూడ్

భారత 50వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధనంజయ్ యశ్వంత్ చంద్రచూడ్ నియమితులు కానున్నారు. ఈ మేరకు ఆయన పేరును సిఫార్సు చేస్తూ సీజేఐ జస్టిస్ యు.యు.లలిత్ ఫుల్ కోర్టు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అనంతరం ఈ మేరకు కేంద్రానికి లేఖ రాశారు. కేంద్ర న్యాయ శాఖకు ప్రతిపాదన పంపారు. న్యాయ శాఖ దాన్ని ప్రధాని పరిశీలనకు పంపనుంది. ప్రధాని, తర్వాత రాష్ట్రపతి ఆమోదం అనంతరం జస్టిస్ చంద్రచూడ్ సీజేఐగా నియమితులవుతారు. జస్టిస్ లలిత్ నవంబర్ 8న పదవీ విరమణ చేయనున్నారు. 9న జస్టిస్ చంద్రచూడ్ సీజేఐగా ప్రమాణం చేస్తారు. 2024 నవంబర్ 10 దాకా రెండేళ్లపాటు ఆయన పదవిలో కొనసాగుతారు. ఆయన తండ్రి జస్టిస్ వైవీ చంద్రచూడ్ కూడా సీజేఐగా చేయడం విశేషం! ఆయన 1978 నుంచి 1985 దాకా ఏకంగా ఏడేళ్ల పాటు అత్యధిక కాలం సీజేఐగా పని చేశారు. తండ్రీకొడుకులిద్దరూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు కావడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. ప్రగతిశీల భావాలున్న న్యాయమూర్తిగా పేరొందిన జస్టిస్ చంద్రచూడ్ న్యాయవాదుల కుటుంబం నుంచి వచ్చారు. 1959 నవంబర్ 11న జస్టిస్ యశ్వంత్ విష్ణు చంద్రచూడ్, ప్రభ దంపతులకు మహారాష్ట్రలో జన్మించారు. ముంబైలోని కేథడ్రల్, జాన్‌కానన్‌లో పాఠశాల విద్య, 1979లో ఢిల్లీలో ఆర్థిక, గణిత శాస్త్రాల్లో ఆనర్స్ డిగ్రీ పూర్తి చేశారు. 1982లో ఢిల్లీలో న్యాయ పట్టా పొందారు. 1983లో హార్వర్డ్ లా స్కూల్ నుంచి ఎల్ఎల్ఎం పట్టా పొందారు. 1986లో హార్వర్డ్‌లో డాక్టరేట్ ఆఫ్ జ్యూరిడికల్ సైన్స్ చదివారు. బాంబే హైకోర్టులో, సుప్రీంకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. 1998లో సీనియర్ న్యాయవాదిగా పదోన్నతి పొందడంతోపాటు సుప్రీంకోర్టులో



అదనపు సొలిసిటర్ జనరల్‌గా నియమితులయ్యారు. 2000లో బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2013లో అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2016లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

# నంద్యాల జిల్లాలో 'రామ్‌కో సిమెంట్స్' ఫ్యాక్టరీ ప్రారంభం



నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం కల్వటాలలో ఏర్పాటైన 'రామ్‌కో సిమెంట్స్' కర్మాగారాన్ని ప్రజల సమక్షంలో ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ఇటీవల ప్రారంభించారు. ఫ్యాక్టరీలోని పరికరాలు, టెక్నాలజీ, ఉత్పత్తి తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రామ్‌కో ఇండస్ట్రీ వల్ల మన ప్రాంతానికి, మనకు మంచి జరుగుతుందన్నారు. మన పిల్లలు ఎక్కడికో వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా ఇక్కడే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఈ ప్రాంతంలో లైమ్ స్టోన్ మైన్స్ ఉన్నప్పటికీ గతంలో ఎలాంటి పరిశ్రమలు లేవని.. ప్రస్తుతం ఇక్కడ 2 మిలియన్ టన్నుల క్లింకర్, 1.5 మిలియన్ టన్నుల గ్రైండింగ్ సామర్థ్యంతో ప్లాంట్ ఏర్పాటైందన్నారు. తద్వారా 3 మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తి అవుతుందని, ఇది తొలి దశ మాత్రమేనని.. రాబోయే రోజుల్లో యాజమాన్యం దీన్ని విస్తరిస్తుందని పేర్కొన్నారు. ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతంలో మెరుగైన వసతులు వస్తాయని, సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ) వల్ల చుట్టుపక్కల గ్రామాలకు మంచి జరుగుతుందని తెలిపారు. 75 శాతం స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఉండాలని చట్టం చేయడం వల్ల మన పిల్లలకు మంచే జరుగుతుందని వివరించారు. రామ్‌కో సిమెంట్‌ను స్థాపించిన వెంకట్రామరాజా అన్నకు మనస్ఫూర్తిగా అభినందనలు. రూ.2,500 కోట్ల పెట్టుబడితో స్థాపించిన ఈ ప్లాంటులో తొలి దశలో వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. 2019లో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమైంది. పనులు వేగంగా పూర్తి చేసింది. గొప్ప మార్పునకు ఈ ఫ్యాక్టరీ నిదర్శనం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు దీనికంటే మరొక ఉదాహరణ అవసరం లేదు. ఎమ్మెల్యే, కలెక్టర్ నుంచి నా వరకు అందరి సహకారంతో ఎలాంటి జాప్యం జరగకుండా 30 నెలల్లో ప్రాజెక్టు పూర్తి చేశారు. ప్రతి అంశంలో 'ఇండస్ట్రీ ఫ్రెండ్లీ'గా రాష్ట్రం అడుగులు వేస్తోంది. ఇది చాలా కీలకం. ఈ మధ్య కాలంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో రాష్ట్రం వరుసగా మూడో ఏడాది కూడా దేశంలో మొదటి స్థానంలో నిలిచింది. పరిశ్రమల నిర్వాహకులతో ఇక్కడి పరిస్థితులపై అభిప్రాయాలు తీసుకుని మార్పులు వేస్తున్నారు. ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈలకు ఇస్తున్న సహాయం, ప్రోత్సాహకాలు కలిపి పరిశ్రమలకు రాష్ట్రం బాగా సహకరిస్తోందని పారిశ్రామికవేత్తలు చెబుతున్న విషయాన్ని జగన్ గుర్తు చేశారు.

# జీజీహెచ్‌కు యావదాస్తిని దానం చేసిన డాక్టర్ ఉమా గవిని




యాభైఏళ్లుగా కష్టపడి కూడబెట్టిన తన యావదాస్తినీ తృణప్రాయంగా దానం చేసేశారు ఒక మహిళా వైద్యురాలు. కర్ణుడి దానగుణాన్ని వర్ణించిన మహాభారత ఘట్టాన్ని ఆధునిక భారతంలో గొప్పగా ఆవిష్కరించారు. భర్త మూడేళ్ల కిందట మృతి చెందటం, వారసులు లేకపోవడంతో డాక్టర్ ఉమ గవిని తన ఆస్తినంతా గుంటూరు జీజీహెచ్‌కు ఇచ్చేశారు. చివరికి బ్యాంక్ బ్యాలెన్స్ కూడా మిగుల్చుకోలేదు. మొత్తం రూ.20 కోట్ల (2.50 లక్షల డాలర్లు) ఆస్తిని జీజీహెచ్‌లో కొత్తగా నిర్మిస్తున్న మాతా శిశు సంక్షేమ భవనానికి విరాళంగా ప్రకటించారు. గుంటూరు జిల్లాకు చెందిన ఉమా ప్రస్తుతం అమెరికాలో ఇమ్యునాలజిస్ట్, ఎలర్జీ స్పెషలిస్టగా పనిచేస్తున్నారు. ఆమె గుంటూరు వైద్య కళాశాలలో 1965లో మెడిసిన్ చేశారు. అనంతరం ఉన్నతవిద్య పూర్తి చేసి నాలుగు దశాబ్దాల కిందట అమెరికా వెళ్లి.. స్పెషలిస్ట్ డాక్టర్‌గా అక్కడే స్థిరపడ్డారు. గత నెలలో డల్లాస్‌లో జరిగిన గుంటూరు వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం, ఉత్తర అమెరికా (జింకానా) 17వ రీ యూనియన్ సమావేశాల్లో ఉమా పాల్గొన్నారు. తాను మెడిసిన్ చేసిన జీజీహెచ్‌కు భారీ విరాళం ఇవ్వాలన్న నిర్ణయాన్ని ఆమె అక్కడి వేదిక మీదే ప్రకటించారు. ఆస్తిలో 80 శాతం, 90 శాతం దానంచేసే పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు అమెరికాలో కనిపిస్తారు. అలాచూస్తే... ఉమా ఔదార్యం వారిని కూడా మించిపోయింది. చేతిలో డాలర్ కూడా దాచుకోకుండా తన తరపున, తన భర్త తరపున వచ్చిన ఆస్తి మొత్తాన్ని ఇచ్చేశారు. కాగా, ఉమా 2008లో 'జింకానా' అధ్యక్షురాలిగా సేవలందించారు



# మేరీల్యాండ్ లో టీడీపీ మహానాడు - కోమటి జయరాం

అభివృద్ధికరణకు ఆద్యుడు ఎన్టీఆర్ అని ఎన్.ఆర్.ఐ టీడీపీ కోఆర్డినేటర్ జయరాం కోమటి అన్నారు. అక్టోబర్ 15న కోమటి జయరాం అధ్యక్షతన ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా 6వ మహానాడు, ఎన్ఆర్ఐ టీడీపీ మేరీల్యాండ్ విభాగం వారి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. మేరీ ల్యాండ్లో ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ అత్యుత్సాహంతో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు విజయవంతం చేసేందుకు సమిష్టిగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి, హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి, అమరావతి రైతుల పాదయాత్ర విజయవంతం కావాలి, క్షీణిస్తున్న శాంతిభద్రతలు-ఆగని వేధింపులు- అక్రమ అరెస్టు, సభ్యత్వ నమోదు %--% పార్టీ సంస్థాగత నిర్మాణం మొదలైన అంశాలపై తీర్మానాలు ప్రవేశపెడతారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్, మిర్చి యార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, తదితరులు పాల్గొననున్నారు

మహా సిటీ
RNI APTEL/2010/34498
Voume:12 October : 2022 Issue: 5

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44

# బిఆర్ఎస్‌తో దేశస్థితిని మారుద్దాం...కేసీఆర్

## టీఆర్ఎస్ ఇక బిఆర్ఎస్

తెలంగాణ రాజకీయ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖితమైంది. 21 ఏళ్ల టీఆర్ఎస్ ప్రస్థానంలో మరో మలుపు చోటుచేసుకుంది. జాతీయ రాజకీయాల్లో ప్రవేశానికి వీలుగా ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్‌రావు టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్ (భారత్ రాష్ట్ర సమితి)గా మారుస్తూ సంతకం చేశారు. ఈ తీర్మానానికి సభ్యులు ఆమోదం తెలిపారు. పార్టీ పేరును బీఆర్ఎస్‌గా సీఎం కేసీఆర్ విజయదశమిరోజున అధికారికంగా ప్రకటించారు. టీఆర్ఎస్ స్థానంలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావించింది. జాతీయ రాజకీయాలే లక్ష్యంగా బీఆర్ఎస్ అవతరించింది. పార్టీ సర్వసభ్య సమావేశంలో పార్టీ జెండా, ఎజెండాపై టీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ వివరించారు. అంతకుముందు టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మారుస్తూ ఆ పార్టీ సర్వసభ్య సమావేశం తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని సమావేశం ముందు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రవేశపెట్టారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మారుస్తూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు బలపర్చారు. ఈ భేటీలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. జెడ్పీ చైర్మన్లు సహా 283 మంది ప్రతినిధులు హాజరైనారు. టీఆర్ఎస్ పేరు మార్పుపై తీర్మానం చేశారు. అనంతరం సంతకాలు సేకరించారు.

భారత్ రాష్ట్ర సమితి పార్టీ ప్రకటన సందర్భంగా తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో సర్వసభ్య సమావేశం సందర్భంగా కేసీఆర్ మాట్లాడారు. తెలంగాణ వల్ల దేశానికి మంచి జరిగితే అది దేశ చరిత్రలో స్థిర స్థాయిలో నిలిచిపోతుందన్నారు. దళిత ఉద్యమం, రైతు ఉద్యమం, గిరిజన ఉద్యమం ద్వారా వీటిని ప్రధాన ఎజెండాగా తీసుకోని ముందుకు సాగుతాం. దేశవ్యాప్తంగా వున్న అనేక సామాజిక రాజకీయ రుగ్మతలను తొలగిస్తాం. ఇప్పటికే తెలంగాణ ఆచరించి దేశానికి చూపించింది. తలెత్తున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుంటూ ముందుకు సాగుతాం.




తెలంగాణ ఉద్యమాన్ని విజయతీరాలకు తీసుకపోయినట్టుగానే, దేశాన్ని ముందుకు తీసుకపోవాలె. తెలంగాణలో ప్రతి వర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నం చేసి సాధించినం. పల్లెలు పట్టణాలను అభివృద్ధి పరుచుకున్నం. కేంద్రం ప్రకటించిన అవార్డులే అందుకు సాక్ష్యం. ఒక అద్భుతమైన తాత్విక పునాదితో ముందుకు సాగుతాం. దేశవ్యాప్తంగా సాగే క్రమంలో అందరి సహకారం అవసరం. ఎట్లయితే పట్టుదలతో తెలంగాణ ప్రజలను గెలిపించినమో.. అదే పద్దతిలో దేశ ప్రజలను కూడా లక్ష్య సాధనలో మనం గెలిపిస్తాం అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

**అంతటా సంతోషం...**

తెలంగాణ రాజకీయ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖితమైంది. 21 ఏళ్ల టీఆర్ఎస్ ప్రస్థానంలో మరో కీలక మలుపు చోటుచేసుకున్నది. దసరా పర్వదినాన పార్టీ అధినేత, సీఎం 'తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్ఎస్)ని భారత్ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)గా మారుస్తూ ప్రకటన వెలువరించగా, తెలంగాణలో అన్నీ చోట్లా సంబురాలు అంబరాన్నంటాయి. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా రోడ్లపైకి వచ్చి పటాకులు కాల్చి.. కేక్‌లు కట్ చేసి.. మిఠాయిలు పంచుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాలు, సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. 'జయహెూ కేసీఆర్.. దేశ్‌కీ నేత' అంటూ నినాదాలతో హెూరెత్తించారు. 'నాడు తెలంగాణ కోసం టీఆర్ఎస్.. నేడు దేశం కోసం బీఆర్ఎస్' అని, కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెట్టడం దేశానికి శుభసూచకమని పేర్కొన్నారు.






# ఫిన్లాండ్‌లో బతుకమ్మ వేడుకలు

ఫిన్లాండ్ తెలుగు సంఘం ఆధ్వర్యంలో దసరా, బతుకుమ్మ పండుగలని ఘనంగా నిర్వహించారు. ఫిన్లాండ్‌లోని అన్ని ప్రాంతాల నుంచి నాలుగు వందల మంది హాజరయ్యారు. చిన్నారులు, పెద్దలు తమ ఆట పాటలతో, నృత్య ప్రదర్శనలతో ఆనందంగా వేడుకను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మన తెలుగు వాళ్లతో పాటు, ఫిన్లాండ్లోని ప్రజలు కూడ పాల్గొనడం గమనార్హం. గతంలో ఫిన్లాండ్ తెలుగు సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో తక్కువ మంది వరకు హాజరయ్యేవారని, కాని ఈ సారి నాలుగు వందలకి పైన హాజరుకావడం ఆనందకర విషయమన్నారు. తెలుగు వారు ఫిన్లాండ్‌కు అధికంగా వస్తున్నారనడానికి ఈ సంఖ్య నిదర్శనమని ఫిన్లాండ్ తెలుగు సంఘం సంస్థ కార్యవర్గం రఘునాథ్ పార్లపల్లి, సుబ్రమణ్య మూర్తి, జ్యోతి స్వరూప్ అనుమాలశెట్టి, సత్యనారాయణ కంచర్ల తెలిపారు. ఇంత మందితో కలిసి పండుగ చేసుకోవడం చూస్తుంటే.. మన ఊరిలో, మన ఇంటిలో ఉన్నట్లే అనిపించిందన్నారు. రాబోయే రోజుల్లో వెయ్యి మంది పాల్గొనేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీవల్లి అడబాల, రోజా రమణి మొలుపోజు, వినయ్ శింగపురం, స్పందన ఈచూరి, శ్రుతి కొత్రిక్, వాసు దాసరి, వెంకట్ వారణాసి చెప్పారు.



# అబుదాబిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

యూఏఈ రాజధాని అబుదాబిలో తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండియా సోషల్ అండ్ కల్చరల్ సెంటర్ వేదికగా బతుకమ్మ ఉత్సవాల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మహిళలు ప్రాంగణాన్ని బతుకమ్మ పాటలతో మారు మ్రోగించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా ఒక చోట చేరి ఇండియా సోషల్ అండ్ కల్చరల్ సెంటర్‌లో సందడి చేశారు. ప్రముఖ కవి గాయకుడు,తెలంగాణ గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్, వర్ధమాన గాయని వరంలు పాటలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యుఏఈ భారత రాయబార కార్యాలయం కాన్సులర్ బాలాజీ, అతని కటుంబ సభ్యులతో పాటు ఐఎఫ్ఎస్ అధికారులు హాజరయ్యారు. అనంతరం బతుకమ్మ వేడకుల్లో పాల్గొన్న వారికి నిర్వాహులకు బహుమతులు అందజేశారు. ఏ ఎక్స్ ప్రాపర్టీస్, స్వేర్ యార్డ్స్ , ఎస్పాకో, ఆసమ్ సలోన్, ట్రై కలర్ ప్రాపర్టీస్, జి బి హాలిడేస్, అజంతా జ్యువెలర్స్, ఎల్ఐసి ఇంటర్నేషనల్ వారిని నిర్వాహుకులు ఘనంగా సత్కరించారు. చివరగా గౌరీ పూజ చేసి బతుకమ్మను నిమజ్జనం చేశారు.



# ముఖ్యమంత్రి కేసీఆర్ కే తమ మద్దతు : టీఆర్ఎస్ డెన్మార్క్ శాఖ

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్కు సంపూర్ణ మద్దతు ప్రకటించింది టీఆర్ఎస్ డెన్మార్క్ శాఖ. ఈ సందర్భంగా టీఆర్ఎస్ డెన్మార్క్ శాఖ ఫౌండర్ శ్యామ్ ఆకుల మాట్లాడుతూ కేసీఆర్తోనే ఈ దేశ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గుజరాత్ మోడల్ ఫెయిల్ అయిందన్నారు. ఇప్పుడు దేశానికి తెలంగాణ మోడల్ చూపించాల్సిన అవసరం ఉందన్నారు. కేసీఆర్ ఏ కార్యక్రమం మొదలు పెట్టినా.. పూర్తిస్థాయిలో గ్రౌండ్ వర్క్ చేసిన తర్వాతే ప్రారంభిస్తారని పేర్కొన్నారు. దక్షిణాది నుంచి జాతీయ రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్న ముఖ్యమంత్రి కేసీఆర్కు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జయ చందర్ గంట, జనరల్ సెక్రటరీ ప్రసాద్ రావు కలకుంట్ల, వైస్ ప్రెసిడెంట్ విశాల్ వెంకట్ శెట్టి, మహేష్ ఏలేటి, సునీల్ మహాజన్, గూడూరి నవీన్, రాజి రెడ్డి గడ్డం,చందు పల్లె, సురేష్ కట్ట, శ్రీనివాస్ బండారి, సాయి కృష్ణ మిల్కా పాల్గొన్నారు.



# సింగపూర్ లో ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం

కాకతీయ సాంస్కృతిక పరివారం సింగపూర్ వారి ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వామి వారి సామూహిక వ్రత కార్యక్రమం ఘనంగా జరిగింది. పెరుమాళ్ కోవెల ప్రాంగణంలోని పీజీపీ హాల్లో ఈ వ్రతాన్ని నిర్వహించారు. కాకతీయ సాంస్కృతిక పరివారం సింగపూర్ సంస్థ అధ్యక్షులు రాంబాబు పాతూరి మాట్లాడుతూ.. కొవిడ్ అనంతరం తమ సంస్థ తరఫున జరిపిన మొదటి ప్రత్యక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సామూహిక వ్రతాన్ని విజయవంతం చేసేందుకు శ్రమించిన కమిటీ సభ్యులకు, వాలంటీర్లకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు రేపటి తరాలకు గుర్తుండే విధంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం చాలా సంతోషదాయకమని పేర్కొన్నారు. సింగపూర్లో నివసిస్తున్న తెలుగు వారే కాకుండా, కన్నడ వారు కూడా ఈ వ్రతంలో పాల్గొన్నారు. సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో 100 జంటలు పాల్గొన్నాయి. దాదాపు 500 మంది హాజరై, స్వామి వారి దర్శనం చేసుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వ్రతంలో పాల్గొన్న దంపతులందరికీ.. స్వామి వారి కండువాలు, ప్రతిమలను అందజేశారు.

నమస్తే NRI.నెట్
World Digital News Portal For NRI Telugus

# ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా బతుకమ్మ పండుగ

***ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజుల పాటు నిర్వహించే శరన్నవరాత్రులు, బతుకమ్మ పండుగను వివిధ దేశాల్లో స్థిరపడిన తెలంగాణ వారు, ఇతరులు కలిసి వైభవంగా నిర్వహించారు. అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్, హాంకాంగ్, మలేషియా ఇతర చోట్ల కూడా ఈ బతుకమ్మ వేడుకలు సంప్రదాయంగా చేశారు.***

**అమెరికాలో...**

**'టీపాడ్' ఆధ్వర్యంలో**

అమెరికాలోని డాలస్‌లో తెలంగాణ పీపుల్స్ అసోసియేషన్ ఆఫ్ డాలస్ (టీపాడ్) ఆధ్వర్యంలో బతుకమ్మ, దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాలస్ పరిధిలోని కొమెరికా సెంటర్ (డాక్టర్ పెప్పర్ ఎరెనా స్టేడియం) వేదికగా జరిగిన ఈ వేడుకల్లో సుమారు పదిహేను వేల మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. పొరుగు రాష్ట్రాలైన ఒక్లహోమా, కాన్సాస్, ఆర్కన్సాస్‌లో ఉంటున్న తెలుగువారు సైతం ఇక్కడికి విచ్చేసి సందడి చేశారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..' అంటూ సుమారు ఐదారువేల మంది మహిళలు, బాలికలు సామూహికంగా పాడుతూ, చప్పట్లు కొడుతూ లయబద్ధంగా కదులుతుంటే కొమెరికా సెంటర్‌లో సందడి నెలకొంది. వారిని అనుసరిస్తూ కుటుంబసభ్యులు చప్పట్లు కొట్టారు. స్థానిక నృత్య పాఠశాల విద్యార్థుల నృత్యాలతో వేడుక మొదలయింది. అమ్మవార్లే కదిలివచ్చారా అన్నట్టుగా నవదుర్గ వేషధారణలో అమ్మాయిల ఊరేగింపు వైభవోపేతంగా సాగింది. నాలుగు గంటల పాటు సాగిన సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం బతుకమ్మ వేడుకలు మొదలయ్యాయి. ఈ కార్యక్రమంలో సినీ నటి రీతూవర్మ సందడి చేశారు. అనంతరం విజయదశమి వేడుకలను నిర్వహించారు. శమీపూజ చేశారు. 'అలయ్ బలయ్' తీసుకుని సొంతగడ్డపై పండుగ చేసుకున్న ఆనందాన్ని పంచుకున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ బృందం తమ పాటలు, సంగీతంతో ప్రేక్షకులను ఆనందింపజేశారు. గాయకులు లిప్సికా, రోల్ రైడా, ధనుంజయ్ తదితరులు తమ పాటలతో ఉర్రూతలూగించారు. 'టీపాడ్' ఆవిర్భావ కమిటీ ఛైర్మన్ అజయ్ రెడ్డి, రఘువీర్ బండారు, జానకి రామ్ మందాడి , రావు కల్వల, అధ్యక్షుడు రమణ లష్కర్, బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ చైర్ ఇంద్రాణి పంచెర్పుల, కో–ఆర్డినేటర్ పాండు పాల్వాయి, పవన్ గంగాధర, అశోక్ కొండాల, రామ్ అన్నాడీ, గోలి బూచి రెడ్డి, సుధాకర్ కలసాని వేడుకలు విజయవంతానికి కృషి చేశారు.

**హ్యూస్టన్‌లో ...**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలను అమెరికాలో ఘనంగా నిర్వహించారు. టెక్సాస్‌లోని హ్యూస్టన్ నగరంలో నిర్వహించిన సంబరాల్లో పెద్ద ఎత్తున తెలంగాణ వాసులు పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు.

**ఆస్టిన్‌లో...**

అమెరికా టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో బతుకమ్మ వేడుకలు వైభవంగా



జరిగాయి. ప్రవాస తెలుగు మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బతుకమ్మలతో సందడి చేశారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మలను అందంగా పేర్చి తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటేలా బతుకమ్మ ఆడారు. బతుకమ్మ ఆటపాటలతో చిన్నా, పెద్దా అంతా కలిసి ఒకచోట చేరి ఉల్లాసంగా గడిపారు.

**చికాగోలో...**



చికాగోలో ఫాల్కన్ పార్క్ రిక్రియేషన్ సెంటర్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాలకు చెందిన దాదాపు 500 మందికి పైగా తెలుగువారు పాల్గొన్నారు. ఈ బతుకమ్మ పండుగను టిటిఎ ప్రెసిడెంట్ హేమచంద్ర వీరపల్లి బ్రహ్మాండంగా నిర్వహించారు. సభ్యులు రామకృష్ణ కొర్రపోలు, హేమంత్ పప్పు, శ్రీనాథ్ వాసిరెడ్డి, ప్రసాద్ మరువాడ, దిలీప్ రాయపూడి, మధు ఆరంబాకం సహాయ సహకారాలు అందిచారు. ఈ కార్యక్రమము విజయవంతంగా జరగడానికి సోమలత, శృతి, శిల్ప, రమేష్, రామాదేవి, రాధికా, సందీప్, లీల ప్రసాద్, నవీన్ కుమార్ ఎంతగానో శ్రమించారు.

**హాంకాంగ్‌లో...**



హాంగ్‌కాంగ్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సద్దుల బతుకమ్మ రోజున 'ది హాంగ్ కాంగ్ తెలుగు సమాఖ్య' ఆడపడుచులంతా, కరోనా నిబంధనలను పాటిస్తూ ఉత్సాహంగా చేశారని సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు జయపీసపాటి తెలిపారు. సమాఖ్య మహిళా విభాగం "సఖియా" సంయుక్త కార్యదర్శి కొండ నాగ మాధురి, అశ్విని రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి రమాదేవి సారంగా, హర్షిణీ పచ్చంటి అద్భుతంగా కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు. శరన్నవరాత్రుల్లో భాగంగా ఉదయం, సాయంత్రం లలిత పారాయణం చేశారు. దీనికోసం ప్రత్యేకంగా హాంగ్‌కాంగ్ లాంటావా ద్వీపంలోని తుంగచుక్ వాసులు 'లలిత సహస్రనామం చాంటింగ్ గ్రూప్' ప్రారంభించారు. ఈ నవరాత్రుల్లో అమ్మవారు ఏ రోజు ఏ రూపంలో దర్శనమిస్తారు? ఏ రంగు అమ్మవారికి ఇష్టం? ఎలాంటి నైవేద్యం పెట్టాలి తదితర వివరాలతో ఒక పట్టికను తయారు చేశారు. ఆ ప్రకారంగా వారు ప్రతి ఇంటా ఘనంగా అమ్మవారిని అందంగా అలంకరించి, మనసారా కొలిచి, అమ్మకు ప్రీతికరమైన నైవేద్యాలు సమర్పించారు. పారాయణానికి వచ్చిన వారు తమ శక్తి కొలది ఒక డొనేషన్ బాక్స్‌లో వేస్తారు. నవరాత్రులు పూర్తయ్యాక ఆ డబ్బులని భారత్‌లోని దక్షిణ రాష్ట్రాలలోని ఏవైనా ఒకట్రెండు వృద్ధాశ్రమాలకు, అనాథ పిల్లలకి విరాళంగా ఇస్తారు. ఈ గ్రూప్‌ను ప్రారంభించిన సంధ్య గోపాల్ మాట్లాడుతూ ఇలా తామంతా మానవ సేవ చేస్తున్నందుకు ఎంతో తృప్తిగా ఉందన్నారు.

**మలేషియాలో...**

మలేషియా తెలంగాణ అసోసియేషన్(మైట) ఆధ్వర్యంలో



బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగింది. కౌలాలంపూర్‌లోని డీచక్రరూఫ్ టాప్ హాల్, టీఎల్‌కే కాంప్లెక్స్, బ్రిక్‌ఫీల్డ్ కౌలాలంపూర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తెలుగువారు హాజరై సందడి చేశారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా తెరాస శాసనసభ సభ్యుడు కిషోర్‌కుమార్, భాజపా ఎమ్మెల్యే రఘునందన్‌రావు, సూర్యాపేట జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్, ఇండియన్ హైకమిషన్ సెక్రటరీ సుష్మ, మలేషియా తెరాస వింగ్ ప్రెసిడెంట్ చిట్టిబాబు సహా పలువురు తెలంగాణ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ.. ఏటా బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తున్న మలేషియా తెలంగాణ అసోసియేషన్‌ను అభినందించారు. విదేశాల్లో ఉంటున్నా, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్న తెలంగాణ

ఆడపడుచులను మెచ్చుకున్నారు. మలేషియా వచ్చి ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారికి, ప్రమాదవశాత్తూ మరణించిన వారికీ 'మైట' తరపున సహాయ సహకారాలు అందజేస్తున్న మైట కోర్ కమిటీ సభ్యులను అభినందించారు.

అనంతరం గాదరి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ.. మైట చేస్తున్న సేవాకార్యక్రమాలు అభినందిస్తూ అలాగే తెలంగాణ వారికి ఏ సమస్య వచ్చినా మైట, తెలంగాణ ప్రభుత్వం వారిని ఆదుకోవడానికి సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**కెనడాలో...**

కెనడాలోని 'తెలంగాణ కెనడా అసోసియేషన్' ఆధ్వర్యంలో



బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఓక్‌విల్‌లోని కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన వేడుకల్లో సుమారు 1200 మందికి పైగా పాల్గొన్నారు. 'తెలంగాణ కెనడా అసోసియేషన్' అధ్యక్షుడు ఈద రాజేశ్వర్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రూపొందించిన ఆరు అడుగుల ఎత్తున్న బతుకమ్మ చూపరులను ఆకట్టుకుంది. మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆడారు. నిమజ్జనం అనంతరం సత్తుపిండి, నువ్వులపిండి, పల్లీ పిండి ప్రసాదాలను పంపిణీ చేశారు. పలు వంటకాలతో భోజన ఏర్పాట్లు చేశారు. వేడుకల నిర్వహణకు సహకరించిన శ్రీనివాస్ పబ్బ, శ్వేతా పుల్లూరి, ప్రశాంత్ మూల, మనస్విని వేళాపాటి, రికెల్ హూంగేను, ఈద రాజేశ్వర్ అభినందించి జ్ఞాపికలను అందజేశారు. ఇంటర్నెట్ డెస్క్: కెనడాలోని 'తెలంగాణ కెనడా అసోసియేషన్' (%ఉజూ%) ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఓక్‌విల్‌లోని కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన వేడుకల్లో సుమారు 1200 మందికి పైగా పాల్గొన్నారు. 'తెలంగాణ కెనడా అసోసియేషన్' అధ్యక్షుడు ఈద రాజేశ్వర్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రూపొందించిన ఆరు అడుగుల ఎత్తున్న బతుకమ్మ చూపరులను ఆకట్టుకుంది. మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆడారు. నిమజ్జనం అనంతరం సత్తుపిండి, నువ్వులపిండి, పల్లీ పిండి ప్రసాదాలను పంపిణీ చేశారు. పలు వంటకాలతో భోజన ఏర్పాట్లు చేశారు. వేడుకల నిర్వహణకు సహకరించిన శ్రీనివాస్ పబ్బ, శ్వేతా పుల్లూరి, ప్రశాంత్ మూల, మనస్విని వేళాపాటి, రికెల్ హూంగేను, ఈద రాజేశ్వర్ అభినందించి జ్ఞాపికలను అందజేశారు.

**యూఏఈలో...**

యూఏఈ ఇండియన్ పీపుల్ ఫోరం తెలంగాణ కౌన్సిల్ అధ్యక్షుడు కుంబల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అజ్మన్ మైత్రి ఫామ్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా



నిర్వహించారు. తెలంగాణ ఓబీసీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మహిళలు, చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ ఆడారు. యూఏఈలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా ఒక చోట చేరి ఆహ్లాదంగా గడిపారు. ఆ తర్వాత బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న వారందరికీ నిర్వాహకులు బహుమతులు అందజేశారు. వేడుకలు పూర్తయిన తర్వాత బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

**దుబాయిలో...**

దుబాయి తెలుగు అసోసియేషన్ , ఎమిరేట్స్ తెలంగాణ



సాంస్కృతిక సంఘం సంయుక్తంగా నిర్వహించిన బతుకమ్మ సంబురాలు అందరినీ అలరించాయి. ఆజ్మాన్ లోని ఇండియన్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఈ రెండు ప్రవాసీ సంఘాలు నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలు అనేక మంది తెలుగు ప్రవాసీ కుటుంబాలను అలరించాయి. గాయిని తేలు విజయ పాడిన బతుకమ్మ పాటలు శ్రోతలను మంత్ర ముగ్ధులను చేశాయి.

చిన్నపిల్లలు సైతం సాంప్రదాయ దుస్తుల్లో 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ చప్పట్లతో హుషరూగా ఆడిపాడటం అందరిని ఆకట్టుకొన్నాయి. ప్రభుత్వ గుర్తింపుతో తెలుగు అసోసియేషన్ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఐటిసిఎ, జాగృతి యూఏఈ విభాగంతో కలిసి బతుకమ్మ పండుగను నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించిందని తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు తోడ్పడిన ట్రైకలర్స్ ప్రాపర్టీస్, ఎల్.ఎస్..పి.ఎమ్.కె గ్రూప్ ఆఫ్ కంపెనీస్, బి.ఎస్.ఆర్ సెక్యూరిటీస్, హాక్ సెక్యూరిటీ సర్వీసెస్, ట్రాన్స్ ఏషియా పైప్ లైన్ సర్వీసెస్, సేఫ్ యార్డ్స్ ఇన్‌లకు నిర్వాహకులు బతుకమ్మ జ్ఞాపికను అందజేశారు.

**లండన్‌లో...**

తెలంగాణ అసోసియేషన్ అఫ్ యునైటెడ్ కింగ్ డమ్(టాక్) ఆధ్వర్యంలో లండన్‌లో 'చేనేత బతుకమ్మ-దసరా' సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సంబరాలకు యూకే నలుమూలల నుండి రెండు వేలకు పైగా ప్రవాస కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఫ్‌డీసీ చైర్మన్ అనిల్ కూర్మాచలం, భారత హై కమిషన్



ప్రతినిధి లక్ష్మి నారాయణన్, స్థానిక హౌన్సలౌ డిప్యూటీ మేయర్ కౌన్సిలర్ ఆదేశ్ ఫర్మాన్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేతకు చేయూతనిస్తూ ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న విషయం మనందరికీ తెలిసిందే. అదే స్ఫూర్తితో రాష్ట్ర మంత్రి కేటీఆర్ కృషికి మా వంతు బాధ్యతగా చేనేతకు చేయూతనిస్తూ ప్రతీ సంవత్సరం లాగా నేడు కూడా వేడుకలను 'చేనేత బతుకమ్మ దసరా' గా జరుపుకున్నామని సంస్థ అధ్యక్షుడు రత్నాకర్ కడుదుల తెలిపారు. ప్రతీ సంవత్సరం బతుకమ్మ వేడుకల్లో తెలంగాణలోని ఏదో ఒక ముఖ్యమైన చారిత్రాత్మక కట్టడాల నమూనాని ప్రత్యేక ఆకర్షణగా నిలుపుతున్నామని, నేడు యాదాద్రి దేవాలయ నమూనాని ప్రదర్శించామని రత్నాకర్ తెలిపారు.

ఎఫ్‌డీసీ చైర్మన్ అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ టాక్ వ్యవస్థాపకుడిగా ఒక తెలంగాణ కార్యకర్తగా దాదాపు దశాబ్ద కాలం లండన్ గడ్డపై పని చేశానని, నేడు అతిథిగా అదే గడ్డపై ఈ కార్యక్రమానికి హాజరు కావడం చాలా గర్వంగా ఉ ఒదన్నారు. ఇంతటి గౌరవాన్ని కల్పించి చైర్మన్‌గా అవకాశాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కి ముందుగా కృతజ్ఞతలు తెలిపారు.లండన్‌లోని టాక్ కార్యవర్గం అన్ని సందర్భాల్లో వెంటే ఉండి ప్రోత్సహించారని, తలపెట్టిన ప్రతీ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతం చేసి ప్రవాస సమాజంలో ప్రత్యేక గుర్తింపుని గౌరవాన్ని పొందారని అనిల్ తెలిపారు. యూకే ప్రవాస సమాజమంటే ప్రత్యేక గౌరవముందని, ఎక్కడికి వెళ్లినా ప్రోత్సహించిన ప్రతీ ఒక్కరిని గుర్తుపెట్టుకుంటాని వారందరికీ రుణపడి ఉంటానని అనిల్ అన్నారు. నేడు ప్రభుత్వంలో భాగస్వాములైనందున ప్రవాస మిత్రులకు ఏదైనా సహాయ సహకారాలు కావాలంటే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, అన్ని వేళలా సంప్రదించొచ్చునని అనిల్ తెలిపారు. టాక్ సంస్థ ఇలాగే ఎన్నో మంచి కార్యక్రమాలు చేయ్యాలని, ఎక్కడున్నా తన సహాయం ఉంటుందని, మాతృ సంస్థల్ని మర్చిపోయేవాడిని కాదని అనిల్ తెలిపారు. మా పిలుపు మే-రకు హాజరైన ప్రవాసులు చేనేత బట్టలు ధరించి పాల్గొనడం మాకెంతో సంతోషాన్ని, స్ఫూర్తినిచ్చిందని టాక్ ఉపాధ్యక్షురాలు శుష్మణ రెడ్డి తెలిపారు. ఉపాధ్యక్షుడు సత్య చిలుముల మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా స్వదేశం నుండి తెచ్చిన జమ్మీ చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన దసరా "అలాయ్-బలాయ్" కార్యక్రమం లో చేనేత శాలువాలను ఒకరికొకరు పరస్పరం మార్చుకున్నారు. ఆ తర్వాత జమ్మీ (బంగారం)ని ఇచ్చి పుచ్చుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

చేనేతకు చేయూతగా వీలైనన్ని సందర్భాల్లో చేనేత బట్టలు



ఇండియానాపోలిస్ బతుకమ్మ సంబరాలు

దరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. జమ్మీ ఆకులు పంచుకుంటూ లండన్ పట్టణానికి 'అలాయ్-బలాయ్'ల తెలంగాణ స్నేహమాధుర్యాన్ని ప్రత్యక్షంగా రుచి చూపించారని పలువురు ప్రశంసించారు. బతుకమ్మల మధ్య ఏర్పాటు చేసిన యాదాద్రి దేవాలయ నమూన ప్రతిమ వేడుకలకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అతిథులందరి ప్రశంసలందుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరం తెలంగాణ ప్రత్యేకతను చాటి చెప్పేలా వినూత్నంగా ఎదో ఒకటి చేస్తామని టాక్ ఈవెంట్స్ ఇంచార్జ్ మల్లా రెడ్డి తెలిపారు. ప్రతి కార్యక్రమానికి సామాజిక బాధ్యతను జోడించి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అన్నింటిని ప్రోత్సహించి విజయవంతం చేస్తున్న ప్రవాసులందరికి టాక్ కమ్యూనిటీ అఫైర్స్ చైర్మన్ నవీన్ రెడ్డి కృత్ఞతలు తెలిపారు.

టాక్ ప్రధాన కార్యదర్శి సురేష్ బుడగం మాట్లాడుతూ, ఈ వేడుకలలో భాగంగా గత కొన్ని రోజులుగా ప్రచారం చేస్తున్నట్లు పండుగకి వచ్చే ప్రతీ ఒక్కరినీ చేనేత వస్త్రాలు ధరించాలని కోరామని అలాగే చాలామంది ఈ రోజు చేనేత వస్త్రాలు ధరించడం సంతోషంగా వుందని అన్నారు. టాక్ సంస్థ ఆవిర్భావం నుండి నేటి వరకు అన్ని సందర్భాల్లో వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తున్న మాజీ ఎంపీ కవితకి టాక్ ప్రధాన కార్యదర్శి జాహ్నవి దూసరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నారై టీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత మన పండగలకు మన సంస్కృతికి సరైన గౌరవం గుర్తింపు లభించిందని ఉద్యమ నాయకుడే నేడు మనకు ముఖ్యమంత్రిగా ఉండడం వల్లనే నేడు అధికారికంగా రాష్ట్ర పండుగగా బతుకమ్మను నిర్వహించుకోగలుగుతున్నామని తెలిపారు. టాక్ కార్యదర్శులు రవి రేతినేని, సుప్రజ పులుసు మాట్లాడుతూ మా వేడుకలకు హాజరైన ప్రవాస సంస్థల ప్రతినిధులకు, సహకిరించిన మీడియా సంస్థలకు, స్థానిక ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.






# ఘనంగా ఆటా బతుకమ్మ వేడుకలు

అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) ఆధ్వర్యంలో ఆస్టిన్, చికాగో నగరాలలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఆటా నాయకులతోపాటు పలువురు ప్రముఖులు, మహిళలు, చిన్నారులు పాల్గొని సందడి చేశారు.

చికాగోలోని అరోరా బాలాజీ టెంపుల్లో జరిగిన కార్యక్రమంలో దాదాపు 350 మంది పాల్గొన్నారు. మేళ తాళాలతో గౌరమ్మని ఆహ్వానించి పూజలు చేసారు. కోఆర్డినేటర్స్ సుచిత్ర రెడ్డి, ఆర్.వి. రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కోశాధికారి, ట్రస్టీ సాయినాథ్ రెడ్డి బోయపల్లి, ట్రస్టీ మెహర్ మేడవరం కార్యక్రమం నిర్వహణలో తోడ్పాటుని అందించారు. సింగర్ మాధురి కృష్ణ తన ఆట పాటలతో శ్రోతలను ఆహ్లాదపరిచారు. రాఫ్లె టికెట్ విన్నెర్స్ కి బహుమతులు ప్రదానం చేసారు. గోల్డ్ కాయిన్, సిల్వర్ కాయిన్స్ ఇచ్చారు. ఆస్టిన్‌లో నిర్వహించిన ఆటా బతుకమ్మ కార్యక్రమంలో వందలాది మంది మహిళలు పిల్లలు పాల్గొన్నారు. ఆటా మెంబర్షిప్ చైర్ నర్సి రెడ్డి మరియు టీం సభ్యులు ముందుండి నడిపించారు. బోస్టన్, న్యూ జెర్సీ తదితర నగరాలలో దసరా వేడుకలు నిర్వహించనున్నారు.



# సింగపూర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ ఆధ్వర్యంలో బతుకమ్మ అంబరాన్నంటాయి. స్థానిక సంబవాంగ్ పార్క్ లో జరిగిన ఈ వేడుకల్లో సుమారు 4వేల మంది భక్తులు పాల్గొన్నారు. ఈ ఏడాది బతుకమ్మ సంబురాలకు సమన్వయ కర్తలుగా గడప రమేశ్, సునీత రెడ్డి, రోజా రమణి, దీప నల్ల, రజిత రెడ్డి, నిర్మల రెడ్డి, అనుపురం శ్రీనివాస్ నంగునూరి సౌజన్య, పద్మజ నాయుడు వ్యవహరించారు. ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా టీసీఎస్ఎస్ ప్రత్యేకంగా నిర్మించిన సింగపూర్ బతుకమ్మ సింగారాల బతుకమ్మ నిలిచింది. ఈ సందర్భంగా అధ్యక్షులు నీలం మహేందర్, ప్రధాన కార్యదర్శి బసిక ప్రశాంత్ రెడ్డి, కోశాధికారి కల్వ లక్ష్మణ్ రాజు, సంస్థాగత కార్యదర్శి గడప రమేష్ బాబు, ఉపాధ్యక్షులు గర్రెపల్లి శ్రీనివాస్, గోనె నరేందర్ రెడ్డి, భాస్కర్ గుప్త నల్ల, ఉపాధ్యక్షురాలు సునీత రెడ్డి, ప్రాంతీయ కార్యదర్శులు దుర్గ ప్రసాద్, జూలూరి సంతోష్ కుమార్, రోజా రమణి, నంగునూరి వెంకట రమణ,కార్యవర్గ సభ్యులు, గార్లపాటి లక్ష్మా రెడ్డి, అనుపురం శ్రీనివాస్, శశిధర్ రెడ్డి, పెరుకు శివ రామ్ ప్రసాద్, కాసర్ల శ్రీనివాస్, శ్రీధర్ కొల్లూరి, భాస్కర్ నడికట్ల, శివ ప్రసాద్ ఆవుల, రవి కృష్ణ పాల్గొన్నారు.



# అట్లాంటా నగరంలో ఆటా బోర్డ్ మీటింగ్

అట్లాంటా నగరంలో సెప్టెంబర్ 24వ తేదీన ఆటా కార్యవర్గ సమావేశం నిర్వహించింది. పెద్ద ఎత్తున కార్యవర్గ సభ్యులు,మెంబెర్స్, స్టాండింగ్ కమిటీస్, రీజినల్ కోఆర్డినేటర్స్ పాలుపంచుకున్న ఈ సమావేశంలో కీలకమైన విషయాలను చర్చించారు. ఆటా కార్యవర్గ ప్రతినిధులు చికాగోలో ఆటా భవన్ ఏర్పాటు చేసి కార్యకలాపాలు నిర్వహించడానికి ఆటా బోర్డు ఏకగ్రీవంగా తీర్మానం చేసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ఆటా ప్రెసిడెంట్ భువనేశ్ బుజాల ప్రారంభోపన్యాసం చేస్తూ తనపై కార్యవర్గం ఉంచిన ఈ గురుతర బాధ్యతకు సదా కృతన్యుడినని, తన ఆధ్వర్యంలో ఆటాలో ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలు నిర్వహించామని వివరించారు. ఆటా చరిత్రలో ఎప్పుడు చూడని విధంగా 15000 మందితో వాషింగ్టన్ డీసీ లో మహా సభలు నిర్వహించటం తన అదృష్టంగా భావిస్తున్నానని, తోడ్పాటు అందించినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. కోశాధికారి సాయినాథ్ రెడ్డి బోయపల్లి ట్రెజరర్ రిపోర్ట్‌ను బోర్డుకి సమర్పించారు, కాన్ఫరెన్స్ సమయంలో ఎంతో సమర్ధవంతంగా కోశాధికారి బాధ్యతలు నిర్వహించినందులకు వారి సేవలను ఆటా బోర్డు కొనియాడింది. ఎన్నో కీలకమైన విషయాలు చర్చించిన ఈ సమావేశాన్ని సమర్ధవంతంగా నిర్వహించినందుకు సెక్రటరీ హరిప్రసాద్ రెడ్డి లింగాలను ఆటా కార్యవర్గం అభినందించింది.

ప్రతి రెండు సంవత్సరాలకి ఆటా ఎంపిక చేసే నూతన కార్యవర్గ ఎంపిక కోసం నామినేషన్ కమిటీ చైర్మన్ గా పరమేష్ భీంరెడ్డిని ఎంపిక చేసారు. పరమేష్ మాట్లాడుతూ ఎంతో సమ-ర్ధవంతంగా ఆటా ని ముందుండి నడిపించినందుకు ఆటా ప్రెసిడెంట్ భువనేశ్ ని అభినందించారు. మొదటి సారి వినూత్న పద్దతిలో బాలట్ ద్వారా నామినేషన్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఎలక్ట్రానిక్ వోటింగ్ ప్రాసెస్ మరియు ఉపయోగాలను జాయింట్ సెక్రటరీ రామకృష్ణ అల్లా వివరించారు. ఆటా ఎన్నికలు ఎలక్ట్రానిక్ బాలట్ ద్వారా నిర్వహించటానికి సభ ఆమోద ముద్ర వేసింది. ఎలక్షన్ కమిటీ చైర్ గా జాయింట్ ట్రెజరర్ విజయ్ కుందూరు వ్యవహరిస్తారు. ఎలక్షన్ కమిటీ సభ్యులను ప్రకటించారు.


ఆటా 17 వ కాన్ఫరెన్స్ కన్వీనర్ సుధీర్ బండారు, కో-కన్వీనర్ కిరణ్ పాశం కోర్ కమిటీ, ఆడ్-హాక్, కాన్ఫరెన్స్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియ చేసారు. ఆటా కాన్ఫరెన్స్ అడ్వయిజరీ కమిటీ చైర్ జయ్ చల్ల ఇంత పెద్ద ఎత్తున ఆటా మహాసభలు నిర్వహించటం ద్వారా ఆటా బ్రాండ్ వేల్యూ రెట్టింపు అవ్వటం ఆనందాయకం అని తెలిపారు.

ఆటా అడ్వయిజరీ కమిటీ చైర్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, అట్లాంటాలో బోర్డ్ సమావేశం ఘనంగా నిర్వహించినందుకు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియచేసారు. ఆటా ఆఫీస్ చికాగోలో నెలకొల్పటంపై స్పందిస్తూ, తన చిరకాల స్వప్నాన్ని సాకారం చేసినందుకు బోర్డు సభ్యులను అభినందించారు. అట్లాంటా టీం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ఆటా పూర్వ ప్రెసిడెంట్ కరుణాకర్ అసిరెడ్డి, బోర్డ్ అఫ్ ట్రస్టీస్ అనిల్ బొదిరెడ్డి, వేణు పిసికే, ప్రశీల్ గూకంటి, కాన్ఫరెన్స్ కో-కోర్డినేటర్ కిరణ్ పాశం స్పాన్సర్లను ఘనంగా సత్కరించారు. ఆటా ప్రెసిడెంట్ ఎలెక్ట్ మధు బొమ్మినేని మాట్లాడుతూ నామినేషన్ ప్రాసెస్, ఎలక్ట్రానిక్ వోటింగ్ పద్దతి ద్వారా పటిష్టమైన నూతన కార్యవర్గం ఏర్పాటు అవుతుందని ఆకాంక్షించారు, మహిళలు విరివిగా సంస్థ కార్యకలాపాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆటా అట్లాంటా టీం ఇంత అద్భుతంగా ఏర్పాట్లు చెయ్యటం తనకు ఎంతో ఆనందదాయకం అని కొనియాడారు.



# 8వ తెలుగు సాహిత్య సదస్సులో ఆకట్టుకున్న వక్తల ప్రసంగాలు

## న్యూజిలాండ్‌లో మెరిసిన తెలుగు సాహిత్యం




8వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు ఘనంగా ముగిసింది. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, న్యూజిలాండ్ తెలుగు సంఘం, తెలుగు మల్లి ఆస్ట్రేలియా, శ్రీ సాంస్కృతిక కళాసారథి సింగపూర్, మలేషియా తెలుగు సంఘం, వంశీ ఆర్ట్ థియేటర్స్ భారతదేశం, వీధి అరుగు నార్వే, దక్షిణాఫ్రికా తెలుగు సాహిత్య వేదిక, తెలుగు తల్లి కెనడా, సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో, ప్రతిష్టాత్మకంగా దీనిని నిర్వహించారు. వంగూరి చిట్టెన్ రాజు (హ్యూస్టన్, టెక్సాస్), శ్రీలత మగతల (న్యూజిలాండ్), శాయి రాచకొండ (హ్యూస్టన్, టెక్సాస్), రావు కొంచాడ (ఆస్ట్రేలియా), రత్నకుమార్ కవుటూరు (సింగపూర్), డా. వెంకట ప్రతాప్ (మలేషియా), రాపోలు సీతారామరాజు (జోహానెస్ బర్గ్), రాధిక మంగిపూడి (భారత దేశం, సింగపూర్): వంశీ రామరాజు (భారత దేశం), వెంకట్ తరిగోపుల (ఆస్లో, నార్వే), లక్ష్మి రాయవరపు:(టొరంటో, కెనడా), రాధాకృష్ణ గణేశ్న (సింగపూర్) మధు చెరుకూరి (ఆర్లాండో, ఫ్లోరిడా) కార్యక్రమ నిర్వహణలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటులు, రచయిత తనికెళ్ల భరణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పారిస్ నుంచి డా.డేనియల్ నేజర్స్ సదస్సు సమాపన సమావేశంలో పాల్గొని స్వచ్ఛమైన తెలుగులో ప్రసంగించారు.సింగపూర్ నుంచి కవుటూరు రత్నకుమార్, రాధాకృష్ణ గణేశ్న ప్రధాన సాంకేతిక నిర్వాహకులుగా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం చేసిన ఈ సదస్సులో సుమారు 75 మంది భారతదేశ వక్తలు తమ వైవిధ్యభరితమైన సాహిత్య ప్రసంగాలను అందించారు. రాధిక మంగిపూడి (ముంబయి), సుబ్బు పాలకుర్తి (సింగపూర్), గౌతమ్ లింగా (జొహానెస్ బర్గ్), జయ పీసపాటి (హాంగ్ కాంగ్), రాధిక నోరి (అమెరికా), శ్రీసుధ (ఖతార్) ఈ సదస్సులోని ఆరు వేదికలను సమర్ధంగా నిర్వహించారు. డా.ఎస్.ఆర్.ఎస్ కొల్లూరి(అమలాపురం) నిర్వహణలో ఒక ప్రత్యేక కవి సమ్మేళన వేదిక, కథా పఠనాలు, శారద కాశీవజల (అమెరికా) నిర్వహణలో సాహిత్యం క్విజ్ మొదలైన ఆసక్తికరమైన అంశాలతో ఈ సదస్సు అందరినీ ఆకట్టుకుంది. 'వసంతవల్లరి' అయ్యగారి వసంతలక్ష్మి గళంలో "వంగూరి చిట్టెన్ రాజు చెప్పిన అమెరికా కామెడీ కథలు" ఆడియో పుస్తకాన్ని తనికెళ్ళ భరణి ఆవిష్కరించగా, "డయాస్పోరా తెలుగు కథ, సాహిత్యం అంటే ఏమిటి?" అనే వ్యాస సంకలనాన్ని సంపాదకులు వంగూరి చిట్టెన్ రాజు పరిచయం చేశారు. వంశీ రామరాజు, రామ చంద్రమౌళి, గంటి భానుమతి, చిత్తర్వులతో పాటు, సిలిలిక, అనఘ దత్త మొదలయిన చిన్నారుల ప్రసంగాలతో సదస్సు ఆసాంతం ఆసక్తికరంగా సాగింది.

వచ్చే ఏడాది జూన్ 22, 23, 24 తేదీలలో పారిస్ మహా నగరంలో తెలుగు భాష, సాహిత్యం, కళా రూపాలు, జానపదాలని ఫ్రాన్స్ దేశవాసులకి పరిచయం చేయడానికి ఒక సమగ్రమైన కార్యక్రమానికి రూప కల్పన జరుగుతోందని ప్రొఫెసర్ డేనియల్ నెజెర్స్ (యూనివర్శిటీ ఆఫ్ పారిస్), వంగూరి చిట్టెన్ రాజు తమ సంయుక్త ప్రకటనలో తెలియ జేశారు. ఇందుకు వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, తదితరుల సహకారం ఉంటుందని తెలిపారు.

# బాలయ్య ఫ్యాక్షన్ సినిమా మరోసారి హిట్టవుతుందా?



గోపీచంద్ మలినేని దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ అఖండ సినిమా తర్వాత చేస్తున్న ఎన్‌బికె 107 సినిమాపై అంచనాలు ఊహించని విధంగా ఉన్నాయి. ఈ సినిమాకు టైటిల్ ఏమిటి అనే విషయంలో ఇదివరకే చాలా రకాల రూమర్లు అయితే వచ్చాయి. అయితే ఇప్పటివరకు చిత్ర యూనిట్ సభ్యులు ఆ విషయంలో ఒక క్లారిటీ కూడా ఇవ్వలేదు. ఆ మధ్యలో 'రెడ్డి గారు' అనే టైటిల్ కూడా చర్చల దశలో ఉన్నట్లు టాక్ వచ్చింది. అంతేకాకుండా జై బాలయ్య అనే టైటిల్ కూడా ట్రెండ్ అవుతోంది. అదే ఫిక్స్ చేయాలని అనుకున్నట్లు కూడా మరొక కొత్త టాక్ వినిపించింది. అయితే దర్శకుడు గోపీచంద్ మాత్రం ఆ రెండు టైటిల్స్ కాకుండా వింటేజ్ బాలయ్యను ఫ్యాక్షనిజం లో చూపిస్తున్నాడు కాబట్టి టైటిల్ కూడా అదే తరహాలో ఉండాలి అని ఆలోచించారట. 'వీర సింహారెడ్డి' అనే టైటిల్ పర్ఫెక్ట్ గా సెట్ అవుతుంది అని కథకు కూడా అది దగ్గరగా ఉంటుంది అని ఇటీవల బాలయ్య బాబుతో చర్చించినట్లుగా తెలుస్తోంది. బాలయ్య బాబు కూడా ఆ టైటిల్ పై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. సినిమాను ఎప్పుడు విడుదల చేస్తారో అనే విషయంలో కూడా నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. ఈ సినిమాను సంక్రాంతి బరిలో నిలిపే అవకాశం ఉన్నట్లు ఇదివరకే ఒక టాక్ కనిపించింది. ఇక డేట్ విషయంలో అఫీషియల్ గా క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. ప్రస్తుతం వినిపిస్తున్న టాక్ ప్రకారం అయితే జనవరి 11వ తేదీన సినిమాను విడుదల చేయాలని అనుకుంటున్నట్లు సమాచారం.




# ఎన్టీఆర్ హీరోయిన్‌గా రష్మిక

పుష్ప మూవీ తో పాన్ ఇండియా లెవల్లో గుర్తింపు పొందిన రష్మిక..ప్రస్తుతం అన్ని భాషల్లో సినిమాలు చేస్తూ బిజీ గా మారింది. రీసెంట్ గా 'గుడ్ బై' తో ఆమె బాలీవుడ్‌లో అడుగు పెట్టింది. అమితాబ్‌కు కూతురిగా ఆమె పోషించిన తార పాత్రకు మంచి స్పందన వస్తోంది. మొన్నటిదాకా ఈ చిత్రం ప్రమోషన్స్‌లో రష్మిక బిజీ బిజీగా గడిపింది. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ ఎన్టీఆర్ సరసన నటించే ఛాన్స్ కొట్టేసినట్లు ఫిలిం సర్కిల్లో వార్తలు వినిపిస్తున్నాయి.

# పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు షూటింగ్

మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై స్టార్ ప్రొడ్యూసర్ ఏ.ఎం. రత్నం సమర్పణలో ఏ. దయాకర్ రావు నిర్మిస్తున్న హరి హర వీరమల్లు చిత్రం ద్వారా పవన్ కళ్యాణ్ మరోసారి తన విశ్వరూపాన్ని చూపించబోతున్నారు. ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభం నుంచి ఈ మూవీ కోసం పవన్ అభిమానులతో పాటు సినిమా లవర్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వరుస రీమేక్ ల తరువాత పవన్ చేస్తున్న ఒరిజినల్ స్క్రిప్ట్ కావడం పక్కా ప్లానింగ్ పర్ ఫెక్ట్ విజువల్స్ తో అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ కావడంతో ఈ ప్రాజెక్ట్ పై అందరి దృష్టి పడింది. కోవిడ్ కు ముందే భారీ సెట్ ల నిర్మాణం పూర్తి చేసుకుని సెట్స్ పైకి వెళ్లిన ఈ మూవీ కొంత వరకు ఇప్పటికే పూర్తయింది. అనంతరం యూనిట్ షూటింగ్ కి బ్రేక్ ఇచ్చారు. పవన్ రాజకీయ వ్యవహారాల్లో బిజీ గా వుండటం వల్ల ఈ మూవీ షూటింగ్ కు అనూహ్యంగా గ్యాప్ లు ఏర్పడుతూ వచ్చాయి. తాజాగా ఈ మూవీ నూతన షెడ్యూల్ కి సంబంధించిన కీలక అప్ డేట్ ని అందించిన చిత్ర బృందం తదుపరి షెడ్యూల్ కోసం పక్కా ప్రణాళికతో వర్క్ షాప్ లు నిర్వహించింది. 17వ శతాబ్దం మొఘల్ సామ్రాజ్య కాలం నాటి పరిస్థితుల నేపథ్యంలో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. వారికి ఎదురుతిరిగే రెబల్ నాయకుడిగా పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు పాత్రలో కనిపించబోతున్నాడు. ఇటీవల పవన్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన పవర్ గ్లాన్స్ సినిమాపై మరింత హైప్ ని క్రియేట్ చేసింది. చారిత్రక నేపథ్యంలో రూపొందుతున్న ఈ మూవీ బిజినెస్ పరంగా సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయం అని చెబుతున్నారు. దానికి ప్రధాన కారణం రీసెంట్ గా విడుదలై సంచలన విజయం సాధించిన పొన్నియిన్ సెల్వన్ 1 అని తెలుస్తోంది. చోళ సామ్రాజ్యం నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీ ఇండియాలోనే కాకుండా ఓవర్సీస్ లోనూ అనూహ్య విజయాన్ని సాధించడమే కాకుండా రికార్డు స్థాయి వసూళ్లని ఇంత వరకు ఏ తమిళ సినిమా ఊహించని బిజినెస్ ని చేసి ఔరా అనిపించింది. ఇదే పంథాలో పవన్ నటిస్తున్న పీరియాడిక్ ఫిల్మ్ హరి హర వీరమల్లు కూడా మ్యాజిక్ ని రిపీట్ చేస్తుందా అనే చర్చ జరుగుతోంది.



Sri Venkateshwara Infra Developers

# Sri Venkateshwara Developers

## Completed Projects :

Sri Venkateshwara's Electronic County @ Maheswaram — DTCP Approved Layout — Confirmed In LP No. 299/08/HRO/H2

Sri Venkateshwara's NASA COUNTY @ Annaram Village — DTCP Approved Layout

Sri Venkateshwara's Orange County @ Shadnagar & Raikal

Sri Venkateshwara's Fab City — Pendyal Village, Maheswaram — DTCP Approved Layout

## Ongoing Projects :

Sri Venkateshwara's New City Enclave @ Kothur

Nasa County Phase 2 @ Raikal, Shadnagar.

Samruddhi farms @ Arutla, Kandi.

hmda Approved Layout
000023/LO/Plg/HMDA/2020

DTCP Approved Layout
T.L.P. No. 257/2021/H

30 Acres of Prestigious Mega Farm Project

**For Bookings Please Call : 72879 37702**

Visit us : www.svinfradevelopers.com/



**SRI VENKATESHWARA INFRA DEVELOPERS**
P.V.R Complex Building, 2nd Floor, Near Appolo Pharmacy, Shaikpet Dargha, Hyderabad.

# హైదరాబాద్ చుట్టుప్రక్కల పెరిగిన ఫామ్‌లాండ్ విక్రయాలు



హైదరాబాద్ చుట్టుపక్కల ఫామ్‌లాండ్ విక్రయాలు బాగా పెరిగాయి. గండిపేట, మొయినాబాద్ చుట్టుపక్కల వ్యవసాయ క్షేత్రాలను గతంలో ఎక్కువమంది కొనుగోలు చేశారు. ఇప్పుడు నగరం బాగా అభివృద్ధి చెందటంతో రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్‌తోపాటు మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లాల పరిధిలో చాలా మండలాల్లో ఫాం ల్యాండ్స్ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాల్లో కూడా ఫామ్‌లాండ్‌కు బాగా డిమాండ్ ఏర్పడింది. రాజధాని శివార్లతోపాటు విజయవాడ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, సంగారెడ్డికి దారితీసే రహదారుల వెంబడి ఈ వ్యాపారం శరవేగంగా విస్తరిస్తోంది. ముఖ్యంగా అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్), జాతీయ రహదారుల పక్కన ఈ తరహా వెంచర్లు ఎక్కువవుతున్నాయి. వ్యవసాయభూమిగా కొనే వీటిల్లో తరువాత భవన నిర్మాణాలు క్రమంగా రూపుదిద్దుకుంటున్నాయి. యాదాద్రి, కోహెడ, ఆదిభట్ల, సిరిసిల్ల, తదితర చోట్ల కూడా ఫామ్‌లాండ్ విక్రయాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. దానికితోడు తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడినప్పటి నుంచి హైదరాబాద్ దశ తిరిగిపోయింది. అప్పటి నుంచి రోజు రోజుకు పెరుగుతూ వస్తున్న రియల్ ఎస్టేట్ డిమాండ్ కారణంగా వీటి ధరలు కూడా వేగంగా పెరుగుతున్నాయి. ధరల పెరుగుదలలో వృద్ధి నమోదు అవుతుండడంతో పెట్టుబడిదారులు, దెవలపర్లతో పాటు కొనుగోలు దారులు కూడా ఇలాంటి వాటిల్లో ఇన్వెస్ట్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. హైదరాబాద్‌లో నానాటికీ మౌలిక సదుపాయాలు మెరుగవడం... నైపుణ్యమైన సేవలు అందడంతో చాలా మంది ఇక్కడే సెటిల్ అయ్యేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. దాంతో హైదరాబాద్ చుటుప్రక్కల ఉన్న జిల్లాల్లో ఉన్న ఫామ్‌లాండ్‌లను కొనుగోలు చేసేందుకు మొగ్గుచూపుతున్నారు.

ఇప్పుడు నగరవాసులు చాలామంది గ్రామాల్లో ప్లాట్లు కొనాలని చూస్తున్నారు. గ్రామస్తులు తమ స్వగ్రామాల నుంచి నగరాలకు వచ్చే ట్రెండ్‌కి ఇది రివర్స్. వారు ఫామ్‌హౌస్‌లు ఇతర అవసరాలకోసం వ్యవసాయ భూములను కొనుగోలు చేస్తున్నారు.

**పెరిగిన గృహాల రిజిస్ట్రేషన్లు**

హైదరాబాద్‌లో గృహాల రిజిస్ట్రేషన్లు మళ్లీ పుంజుకున్నాయి. ఆగస్టులో రూ.2,657 కోట్లు విలువ చేసే 5,181 గృహాల రిజిస్ట్రేషన్లు జరిగాయి. అంతకుక్రితం నెలలో 4,313 రిజిస్ట్రేషన్లతో పోలిస్తే 20 శాతం, రూ.2,101 విలువతో పోలిస్తే 26 శాతం వృద్ధి నమోదయిందని నైట్‌ఫ్రాంక్ ఇండియా నివేదిక వెల్లడించింది. గతేడాది ఆగస్టులో గ్రేటర్‌లో 8,144 గృహాల రిజిస్ట్రేషన్లు జరిగాయి. వీటితో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టులో రిజిస్ట్రేషన్లలో 36 శాతం క్షీణత నమోదయింది. ఇదే సమయంలో ప్రాపర్టీ విలువల్లోనూ తగ్గుదల కనిపించింది. 2021 ఆగస్టులో రిజిస్ట్రేషన్ల ప్రాపర్టీ విలువ రూ.3,809 కోట్లు కాగా.. ఈ ఏడాది ఆగస్టు నాటికి 30 శాతం క్షీణతతో రూ.2,657 కోట్లుగా ఉన్నాయి. గతేడాది తొలి 8 నెలల రిజిస్ట్రేషన్లు, ఆదాయం స్థాయికి గ్రేటర్ రియల్టీ ఇంకా చేరుకోలేదు. గతేడాది జనవరి నుంచి ఆగస్టు వరకు గ్రేటర్‌లో రూ.25,007 కోట్ల విలువ చేసే 56,035 గృహాల రిజిస్ట్రేషన్లు జరిగాయి. అదే ఈ ఏడాది తొలి 8 నెలల్లో చూస్తే రూ.22,680 కోట్ల విలువ చేసే 46,078 గృహాల రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇప్పటికీ నగరంలో రూ.50 లక్షల లోపు ధర ఉన్న గృహాలకే డిమాండ్ ఉంది. గత నెలలో జరిగిన రిజిస్ట్రేషన్లలో 55 శాతం గృహాలు రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షలు లోపు ధర ఉన్నవే. గతేడాది ఆగస్టులో జరిగిన రిజిస్ట్రేషన్లలో ఈ ఇళ్ల వాటా 37 శాతంగా ఉంది. 2021 ఆగస్టులో రూ.25 లక్షల లోపు ధర ఉన్న గృహాల వాటా 35%గా ఉండగా.. గత నెలలో వీటి వాటా ఏకంగా 16 శాతానికి పడిపోయింది. రూ.50 లక్షల కంటే ఎక్కువ ధర ఉన్న ఇళ్ల వాటా గతేడాది ఆగస్టులో 28 శాతం నుంచి ఈ ఆగస్టు నాటికి 29 శాతానికి పెరిగింది.





NCC Urban

30+ years of Delivering Excellence

RERA No.: PO2400000379
For Blocks - 6, 8 & 12

NCC URBAN ONE
@ NARSINGI CIRCLE

Integrated township
with gated community

**6 Blocks are Handed Over. 7th Block is Ready to Handover.**
**Few Flats are available in Block-8 to 12**

3 & 4 BHK Luxury Units | All Premium Facilities | Excellent Lobbies Wide Corridors

Spacious Floor Plans | Lush Greens | Clubhouse with Amenities

**Premium Blocks - 9 & 10 with 3380sft units**















All set and ready.
Few flats just left for you
for a Grandeur Living

NCC Urban Gardenia
@ GACHIBOWLI

Premium Confominiums of
4 BHK Simplex & 5 BHK Duplex





Toll-Free: **767-100-4000**
saleshyd@nccurban.com | www.nccurban.com

Contact: **91001 77701, 99498 33255, 80083 00381, 91001 77728, 70329 97961**

RNI APTEL/ 2010 / 34498

PREMIUM VILLA PLOTS

Projects By

KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

DTCP LAYOUT
TLP. No. 29/2019/DTCPO/YDRB

100 Acres DTCP Mega Housing Project

# Bhuvaneswar Heights

## Phase - 1,2,3,4&5

@ Chinna Kandukur, Yadadri Bhongiri Dist.

*a 100 Acers DTCP Mega Housing Project with Attractive and Comforts*
*The Special Attractions of the Venture is that : In 1 Acer Land we will be constructed*
*a commercial huge Hotel with all Amenities*



LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

*Beautiful Investments for Peaceful Life.....*

*Warm Welcome to*
URBAN FARMING COMMUNITY

# Surabhi gardens-1&2

## Farms & Resorts @ Kolanupaka



**Corporate Office :** # 3-6-317, 3rd Floor, SBH Colony, Above Telangana Grameena Bank, Near L.B. Nagar Metro Station, L.B. Nagar, Hyderabad.

*Call : +91 98666 67353*